# దేవుని ప్రజలు

**పాఠానికి వాక్య భాగం:** 1 కొరింథీ. 12:1-31.

పాఠ్యోద్దేశం: దేవుని ప్రజల్ని గుర్తించటం కోసం బైబిలు పదజాలాన్ని అర్థం చేసుకోవడం మరియు దేవుని సంఘం పని చేసే విధానం యేసుక్రీస్తు శరీరం వలె ఉందని గ్రహించే నిమిత్తం ఈ వేదాంతాన్ని బట్టి స్థాపించబడిన దృక్పథాలను అర్థం చేసుకోవడమైవుంది.

## ఉపోద్ఘాతం

ఈ వాక్య భాగం 1 కొరింథీ పత్రికలో దానికదే ఆలోచనా నిర్మాణంలో ఒక భాగమై ఉంది. ఆ అంశం "ఆత్మ సంబంధమైన వరములను గూర్చి." ఇది పన్నెండో అధ్యాయం నుండి పద్నాలుగో అధ్యాయం వరకు ఉన్న లేఖనాలను కలిగియుంటుంది. దేవుని సంఘం క్రీస్తు శరీరం లాగా ఎలా పని చేస్తుందో మన వాక్య భాగం బయలుపరుస్తుంది. ఆ వరాలన్నీ ఒక్క ఆత్మ చేతనే సంఘంలోని వేర్వేరు సభ్యులకు ఇవ్వబడ్డాయని పౌలు గట్టిగా చెప్తూ తొమ్మిది వరాలను పేర్కొన్నాడు (12:1-12). అతడు సంఘంలో ఉన్న విభజన సమస్య దగ్గరకు వస్తున్నాడు. క్రొత్త సంఘాలు అవి ప్రారంభించినప్పటి నుండి స్వయం పాలకంగా పనిచేయడానికి రూపొందించబడ్డాయి. అపొస్తలులు యేసుక్రీస్తు యొక్క సువార్తికులుగా, బోధకులుగా మరియు రాయబారులుగా పని చేసారు. పెద్దలు వారికును నైతిక విలువలను బట్టి ఒక్కో సంఘానిక కాపరులుగా నియమించబడ్డారు, కాని వారు దేవుని సంఘాన్ని నడిపించడానికి పరిశుద్ధాత్మ నుండి ఆత్మీయ నడిపింపును కూడా పొందుకునేవారు (అపొ. కార్య. 14:23: తీతు 1:5-9; 1 తిమోతి 3:1-7).

> *అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయువారిని గాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానా భాషలు మాటలాడువారినిగాను నియమించెను. 1 కొరింథీ. 12:27-28.*

ఈ పత్రికలో పౌలు యొక్క ప్రాముఖ్యమైన ఉద్దేశం ఏమిటంటే కొరింథులోనున్న దేవుని సంఘంలో విభజన సమస్యను తొలగించడమై వుంది. ఉపదేశకులు మరియు బోధకుల చుట్టూ విభజింబడటాన్ని గూర్చి కొరింథీ సంఘాన్ని అపొస్తలుడైన పౌలు వ్రాత చేత పరిశుద్ధాత్మ హెచ్చరించటం జరిగింది (1 కొరింథీ. 1:10-15). "అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతి వానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడుచున్నది." 12:7. కొంత మంది సభ్యులు సాధారణ మంచి కోసం తమకున్న వరాన్ని ప్రేమలో ఉపయోగించడం లేదు. వారు "పిల్లల వలె" ఆలోచిస్తున్నారు, అంటే స్వార్థంతో అతిశయపడుతున్నారు (1 కొరింథీ. 3:21; 14:20). ఇది ఈ మూడు అధ్యాయాలలో పని చేసే విధానమై ఉన్నది. పరిశుద్ధాత్మ చేత వారికివ్వబడిన సమాచారాన్ని మరియు పరిశుద్ధాత్మ ద్వారా వారికి అందుబాటులోనికి వచ్చిన శక్తులను సరిగా ఉపయోగించకపోవడం అనేది బహుశా సంఘంలో విభజనకు ఒక కారణం, బహుశా ముఖ్య కారణం కూడా అదే. 1వ భాగం, మూడో పాఠంలో ఉన్న చారిత్రాత్మక విశ్లేషణ పనిని మరియు 2వ భాగం, రెండో పాఠంలో ఉన్న సాహిత్యపర విశ్లేషణ పనిని దయచేసి మరలా చూడండి.

దేవుని ప్రజల్ని గుర్తించేలా ఈ పాదానికి చేర్చబడిన పదజాలాన్ని అర్థం చేసుకోవడం బాగా కష్టమేమీ కాదు. ఇది ఈ పాఠం కోసం పని చేసే వాక్య భాగం కాకపోయినప్పటికినీ, ఈ పదజాలాన్ని అర్థం చేసుకోవడం అనేది "క్రైస్తవ మత ప్రపంచం" అనే మాట కొరకు ఉన్న కష్టమైన దృక్పథంగా ఏం కన్పిస్తుందో దానిని సులభంగా అవగాహన చేసుకునేలా సహాయపడుతుంది. ఒక సంఘము క్రీస్తు శరీరంవలె పని చేసే దృక్పథం అనేది అర్థం చేసుకోవడానికి కష్టం ఏమీ కాదు, కాని కారణం ఏదైనా ఇది ఎల్లప్పుడూ జరిగించింది కాదు.

"క్రీస్తు శరీరం" అనే వేదాంతం 3 మరియు 4 భాగాలలో ఉన్న వాఖ్యాన సహిత పాఠాలన్నిటిలోను తెలియజేయబడింది (వాఖ్యాన సహిత శాస్త్రం (hermeneutics) అంటే మనం ఇక్కడ మరియు ఇప్పుడు అనే వాటి కోసం సూత్రాలను చేకూర్చటమై వుంది). అయిననూ, "ఇదేమిటో నాకెలా తెలుస్తుంది" అనే దానిని గూర్చి మనం ఈ పాఠంలో తెలుసుకోబోతున్నాం. ఈ విధంగా నేర్చుకోవడమనేది తర్క విశిష్టత (epistemology) మనం వివిధ రకాల ప్రశ్నల్ని అడుగుతాం. పిల్లలు తరచుగా "ఇదేమిటి?" అని అడుగుతారు. ఇదొక పరిశీలనా స్వభావపు ప్రశ్న. తల్లిదండ్రులు తమ పిల్లలు వేసే "ఇదేమిటి" అనే ప్రశ్న జవాబునివ్వడానికి ఒక పేరు చెప్తారు. ఇదొక కొబ్బరికాయ ఇది వారు తెలుసుకోవాలిని కోరుకునే వాంఛను సంతృప్తిపరచదు. వారు దాని ప్రత్యేకతల్ని తమ జ్ఞాపకంలో నమోదు చేసుకునే నిమిత్తం ప్రశ్నలో ఉన్న వస్తువుతో పాటు తమ పంచేద్రియాలను పనిలో పెట్టాలని కోరుకుంటారు. ఒక్కసారి గనుక ఇలా జరిగితే, అప్పుడు వారు ఒక మాట చెప్పడానికి సిద్ధంగా ఉంటారు, "ఇదేమిటో నాకు తెలుసు." నా చేత వ్రాయబడన "యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ" అనే పుస్తకంలో 1వ భాగం నాల్గో పాఠంలో ఉపోద్ఘాతాన్ని ఈ రకమైన ప్రశ్నల కొరకైన మరింత సమాచారం కోసం చూడండి.

మానవ జ్ఞానానికి విరుద్ధమైన దేవుని జ్ఞానం గూర్చి నేర్చుకునే చోట, క్రైస్తవులు దేవుని మాట ఆలకిస్తారు. "అదేమిటో" ఆయన మనకు చెప్తాడు మరియు "అదేమిటో మనమెలా తెలుసుకోగలమో" ఆయన మనకు చెప్తాడు. మనం ఈ పాఠంలో దేవుని ప్రజల్ని గుర్తించటానికి నేర్చుకునే ఈ రెండు తీరులను అన్వయించాలని కోరుతున్నాం. మనం ఎవరిమైయున్నాం? మనలో

నేను ఒకడ్నినని నేనెలా తెలుసుకుంటాను? నేను దేవుని సంఘంలో ఒక సభ్యుడ్ని అని తెలుసుకునే నిమిత్తం, నేను క్రీస్తు శరీరంలో ఎలా పని చేస్తున్నానో దానితో నన్ను నేను గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సమయంలో మరియు ఈ విషయం నొద్ద గనుక నేను క్రీస్తు శరీరంలో పని చేసే నా స్థితిని స్పష్టంగా చెప్పలేని వ్యక్తినైతే, నేను దేవుని ప్రజలలో ఒకడ్ని కాదు. మనల్ని మనం గుర్తించుకోటానికి సహాయపడేలా, దేవుని ప్రజల్ని గుర్తించటం గురించి బోధించే లేఖనాలలో వాడబడిన ఇతర పదజాలాలను మనం పరిశీలన చేద్దాం.

## పాఠం

**సంఘము:**

దేవుని ప్రజల్ని గుర్తించటానికి పాశ్చాత్య దేశాలైన ప్రపంచంలో సగభాగం దేశాలలో బాగా వాడబడిన పదం "సంఘము" మనం పదాలను సరిగా వాడనంత వరకూ, దేవుని యొద్ద నుండి మనకనుగ్రహించబడిన దృక్పథాలను మనం చాలా తేలికగా కోల్పోయే ప్రమాదం ఉంది. "చర్చ్" అనే ఇంగ్లీషు పదం "ఎక్లెషియా" అనే గ్రీకు పదం నుండి వచ్చింది. ఇది ఒక గుంపు ప్రజల ప్రస్తుత స్థితిని తెలియజేస్తుంది. ఇది వారి గత స్థితికి వారికున్న సంబంధాన్ని పరిగణించేలా గట్టిగా కోరుతుంది. అయితే ఈ పదాని గూర్చి బైబిలులో వాబడిన తీరు ఒక దృక్పథాన్ని తెలియజేస్తుంది. అదేమిటంటే, ఒక పరిస్థితి నుండి బయటకు పిలువబడిన క్రైస్తవులు వేరొక రాజ్యంలోనికి ముంచబడటం లేక బాప్తిస్మం పొందటం అనే దృక్పథం (1 కొరింథీ. 10:2; 12:13). బయటికి పిలువబడ్డారన్న వాస్తవం జరిగిన తర్వాత వారికి సంఘం అనే హోదా కల్పించబడుతుంది. సంఘం అంటే "పిలువబడినవారు" అని అర్థం. సంఘం అనేది దేవుని ప్రజలకు సరైన పేరుగా వాడబడలేదు.

"నా సంఘమును కట్టుదును" మత్తయి 16:13-19. యేసుక్రీస్తు ఈ మాట చెప్పినప్పుడు ఆ సమయంలో ఆయన భూమి మీద ఉన్నాడు. నజరేయుడైన యేసే సజీవుడైన దేవుని కుమారుడు క్రీస్తని పాపులు నమ్మటంతో వారి నమ్మిక ఆధారంగా వారు లోక రాజ్యంలో నుండి బయటకు పిలువబడ్డారు. "క్రీస్తునందు"న్న విశ్వాసం ద్వారా కృప చేత వారు తమ పాపం నుండి ఆత్మీయ మరణం నుండి రక్షింపబడతారనే వర్తమానం వలన వారి పిలుపు ప్రారంభమయ్యింది. రక్షింపబడిన వారి సంఖ్యకు ప్రభువు వారిని చేర్చిన తర్వాత మాత్రమే వారు సంఘముగా తెలియజేయబడతారు (అపొ. కార్య. 2:47) యేసు నిర్మాణకుడైయుండగా, లేఖనాలు సంఘాన్ని "క్రీస్తు సంఘము"గా సూచిస్తున్నాయి.

*పవిత్రమైన ముద్దు పెట్టుకొని యొకనినొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి* — *రోమా 16:16.*

ఈ వాక్య హోదాను లేదా కలిగియున్న స్థితిని సూచిస్తుంది. యేసు సంఘం కూడుకునే స్థలానికి ముందున్న గోడ మీద "పేరుగల బోర్డును" స్థాపించటం లేదు. కాబట్టి, పిలువబడిన వారిని బైబిలు దేవుని సంఘంగా కూడా సూచించింది. యేసు తన తండ్రి కోసం పని చేసాడు (1 కొరింథీ. 1:2; 10:32; 11:22; 15:9; యోహాను 5:17-20). సారాంశంగా చెప్పాలంటే, సంఘం అనే పదం క్రీస్తునందున్న విశ్వాసులను గూర్చిన గొప్ప దృక్పథాన్ని తెలియజేస్తుంది. ఆలోచన ఏమిటంటే, ప్రజలు ఒక పరిస్థితిలో ఉండిరి, కాని ఇప్పుడు వారు ఆ పరిస్థితిలోనుండి బయటకు పిలువబడ్డారు; కాబట్టి, వారు మరొక రాజ్యంలో ఉన్నారు. ఇది మానవాళి నివాసం కోసం రెండు రాజ్యాలను కోరుతుంది. వివిధ రాజ్యాలను గూర్చిన ఈ కన్పించే విషయాన్ని మనం విస్తరించి స్థాపించనంత వరకూ సంఘం అనే పదం చేత అనుగ్రహించబడిన దృక్పథం అర్థం చేసుకోబడదు.

**రెండు రాజ్యాలు:**

"క్రీస్తునందు" అని గాని దానికి సమాన అర్థం గల పదజాలం గాని ఎఫెసీ పత్రికలో మొదటి అధ్యాయమందు ఒక డజను సార్లు వాడబడిందని గమనించటం ప్రాముఖ్యమైనది. "క్రీస్తునందు" గా తెలుపబడిన ఈ క్రొత్త రాజ్యం అనేది దేవుడు యేసును మరణంలో నుండి లేపి అన్నిటిని ఆయన అధికారం క్రింద ఉంచిన తర్వాత మాత్రమే ఈ భౌతిక లోకంలో మారుమనస్సు పొందిన క్రైస్తవులకు ఒక వాస్తవికతగా మారింది (ఎఫెసీ. 1:18:21).

బైబిలు "క్రీస్తునందున్న పరలోక స్థలాలను" గూర్చి మాట్లాడుతుంది. ఎఫెసీ. 2:6. ఈ పరలోక స్థలానికి భౌగోళిక సరిహద్దులు లేవు; అయినా సరే, దీనికి కొన్ని ఖచ్చితమైన సరిహద్దులున్నాయి. దేవుడు తన ప్రజలను పరిపాలించే పరిధిని సూచించటానికి బైబిలు గ్రంథ రచయితలు "క్రీస్తు నందు" అనే మాటను వాడారు (మత్తయి 6:10). "క్రీస్తునందు" అనే దానిలోని సరిహద్దులను నిర్వచించటానికి ఈ పాఠంలో మనం "రాజ్యం" అనే పదాన్ని ఉపయోగిద్దాం. ఇప్పుడు కాలమందు మానవాళి కోసం ఉన్న రెండు వివిధ నివాసాలను నొక్కి ఒక్కాణించి చెప్పాలనుకుంటున్నాం.

క్రీస్తుతో కూడా సజీవులైన వారు ఆయనతో పాటు ఈ పరలోక స్థలంలో కూర్చోబెట్టబడ్డారు. ఇది దేవుని నుండి దూరమైపోయిన వారిని ఆయన దగ్గరకు తీసుకువచ్చే రాజ్యం. దేవుడు ఆత్మ మూలంగా నివసిస్తున్నాడు (ఎఫెసీ. 2:13, 18, 22). పిల్లల కొరకైన దేవుని కార్యక్రమాన్ని సారాంశంగా చెప్పే ఉద్దేశంతో ఆత్మీయ ఆశీర్వాదాలన్నీ "క్రీస్తునందు" మనకు అందుబాటులో ఉన్నాయి (ఎఫెసీ. 1:9, 10).

అపొస్తలుడైన పౌలు లోపల లేని వారిని గూర్చి మరియు లోపల ఉన్న వారిని గూర్చి మాట్లాడాడు. "వెలుపలి వారికి తీర్పు తీర్చుట నాకేల? వెలుపలి వారికి దేవుడే తీర్పు తీర్చునుగాని

మీరు లోపటివారికి తీర్పు తీర్చువారు." 1 కొరింథీ. 5:12. "వెలుపలివారు" లోకంతో గుర్తించబడతారు. ఎఫెసీ. 1:4లో "కాస్మోస్" మరియు రోమా 12:2; గలతీ. 1:4లో "ఐయాన్" గా వాడబడిన గ్రీకు పదం నుండి "లోకం" అనే పదం వాడటం జరిగింది. "ఐయాన్ అనేది ఖచ్చితమైన తారీఖుల్ని గాని భౌతికమైన సరిహద్దుల్ని గాని సూచించదు. ఈ భావంలో, ఇది క్రీస్తునందున్న పరలోక స్థలాలకు సమానమైనది. కాకపోతే ఇది వేరే రాజ్యం.

"క్రీస్తునందు" అనే రాజ్యం భౌతిక లోకం (కాస్మోస్) మరియు దాని ఉనికి నుండి, అదే సమయంలో లోకంతో (ఐయాన్) ఉన్న ఉనికి నుండి రక్షింపబడుచున్న పాపులకు అందుబాటులో ఉంది. కాని పూర్తిగా లోకానికి వేరై వున్నది. అయితే మన అంశాన్ని ఉదహరించే మాటను యేసు తన శిష్యులకు చెప్పిన సందర్భం క్రింద ఉంది.

> *మీరు లోక సంబంధులైన యెడల లోకము తన వారిని సంబంధులు కారు; నేను మిమ్మును లోకములో నుండి ఏర్పరచుకొంటిని; అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది.*
> *యోహాను 15:19.*

లోక రాజ్యానికి దేవత సాతానే (2 కొరింథీ. 4:4; యోహాను 12:31). ఈ సంస్కృతిలో ప్రజలు "జీవమునిచ్చు ఆత్మ నియమము" లేకుండా తమ స్వాభావిక అవసరతల సంతృప్తిని వెదకుతారు (రోమా 8:2). పాపం అజ్ఞాతిక్రమమైనది; కాబట్టి, పాపం మరణంలో ఏలును (1 యోహాను 3:4; రోమా 5:21). లోకంలోని ప్రజలు దేవుని చేత ఇవ్వబడిన తమ అవసరతల కోసం సంతృప్తిని వెదకుతారు; అయినా సరే, జీవ నియమం లేకుండా, వారు తమ స్వకీయ దురాశ చేత ఈడ్వబడతారు (1 యోహాను 2:15-17). దురాశ అనేది సంతృప్తిపరచబడజాలదు (రోమా 1:26).

**రాజ్యం**

కొలస్సయ సంఘ సభ్యులు యేసుక్రీస్తు శరీరం వలె పని చేసారు. వారు దేవుని ప్రియ కుమారుని రాజ్యంలోనికి బదిలీ అయ్యారు. ఈ బదిలీ అనేది "క్రీస్తునందు"గా తెలుపబడిన క్రొత్తరాజ్యంలోనికి జరిగింది.

> *ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది.* *కొలస్స. 1:13, 14.*

> *యేసు -నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోక సంబంధమనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను.* *యోహాను 18:36.*

ఈ బైబిలు వాస్తవం యొక్క వెలుగులో, మనం దేవుని ప్రజల్ని గుర్తించే మరొక. వేదాంతానిన పరిగణించటానికి శ్రద్ధ చూపాలి. దేవుని ప్రజలు అంటే వారు రాజ్యం యొక్క కుమారులుగా తెలియజేయబడ్డారు (మత్తయి 13:38). వాస్తవానికి, మనం ఇప్పటికే ఈ పరిశీలనా శోధన కోసం పునాది వేసాం. రెండు రాజ్యాల స్వభావాన్ని గూర్చిన మన అభ్యాసంలో, సాతాను లోక రాజ్యన్ని అధిగమించినట్లు మనం అనుగొన్నాం; అలాగే, క్రీస్తునందున్న వారు దేవుని రాజ్యం వైపుకు త్రిప్పబడ్డారు (అపో. కార్య. 26:18). వారు దేవుని నియమాన్ని స్వీకరించారు. దేవుని రాజ్య స్వభావమును గూర్చి యేసు తెలియజేసిన దృక్పథం కూడా ఇదే. దేవుని క్రొత్త నిబంధన కేంద్రిత స్థానంగా ఉన్న "క్రీస్తునందు" క్రైస్తవులున్నారు. జీవ నియమాలు మన హృదయాలపై మరియు మన మనస్సులపై వ్రాయబడుతూ వున్నాయి; కాబట్టి, దేవుని రాజ్యం క్రైస్తవులలోనే ఉంది.

> *దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన -దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.* *లూకా 17:20, 21.*

"రాజ్యము" అనే పదం యొక్క సాహిత్యపర దృక్పథాన్ని ప్రజలు కలిగియుండాలని యేసు కోరాడు. దేవుని రాజ్యం ఈ సులభమైన సూత్రంలో చేరియుంటుంది; దేవుడెక్కడ పరిపాలిస్తాడో అనేదే ఆయన రాజ్యం యొక్క సరిహద్దులను నిశ్చయపరుస్తుంది. తమ హృదయాలను మరియు తమమ మనస్సులను పరిపాలించటానికి దేవుడ్ని అనుమతించే ప్రజలు ఆయన రాజ్యంలో పౌరసత్వాన్ని ఆనందిస్తారు. అది కూడా కాలములో (in time) ఉండగానే ఆనందిస్తారు (ప్రకటన 1:6). దేవుడు "క్రీస్తునందు" మరియు క్రీస్తు ద్వారా పరిపాలిస్తాడు (మత్తయి 28:18; 1 కొరింథీ. 8:6).

నీతిమంతుల చేత స్వతంత్రిచుకొనబడే దేవుని మహిమ గల నిత్య రాజ్యాన్ని గురించి లేఖనాలు చెప్తాయి (1 థెస్స. 2:12; 2 పేతురు 1:11); ఎఫెసీ. 5:5). క్రైస్తవులు ఇప్పుడు దేవుని రాజ్య పౌరులైయున్నారు, కాని మనం దానిని స్వతంత్రించుకోక మునుపు, మనం భౌతికంగా తప్పక మరణించాలి లేదా మారాలి అప్పుడు తీర్పు దినమున క్రీస్తు యెదుట నిలబడాలి (1 కొరింథీ. 15:50; హెబ్రీ. 9:27). ఆజ్ఞలను అతిక్రమిస్తూ అడ్డుబండలుగా ఉండే సంఘంలోని సభ్యులందరూ తీర్పు దినమున రాజ్యంలో నుండి తొలగించబడతారు (మత్తయి 13:41-43).

ఇప్పుడు యేసుక్రీస్తు రాజైయున్న దేవుని రాజ్యాన్ని గూర్చి యేసు, బాప్తిస్మమిచ్చు యోహాను మరియు అపొస్తలులు అందరూ ప్రకటించారు (మత్తయి 3:1, 2; 4:17, 23; మార్కు 9:1; లూకా 1:30-33; అపో. కార్య. 2:36; 19:8). ఆయన కాలం ముగింపు వరకూ పరిపాలిస్తాడు మరియు ఆయన రాజ్యాన్ని దేవుని యొద్దకు వెనక్కి తీసుకొని వెళ్తాడు (1 కొరింథీ. 15:23-28). ఇది తీర్పు తీర్చబడిన సంఘంము.

### దేవుని ఇశ్రాయేలు

*ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక. గలతీ. 6:16.*

అబ్రాహాముకు పిల్లలెవరూ లేని సమయంలో అతడు అనేక జనాంగములకు తండ్రి అవుతాడని దేవుడు వాగ్దానం చేసాడు. అతని భార్య శారా వృద్ధురాలు మరియు గొడ్రాలైయుండెను (రోమా 4:17-21). ఆమె ఇస్సాకును కనినప్పుడు ఇస్సాకు వాగ్దాన కుమారునిగా తెలుపబడ్డాడు. యాకోబు కూడా వాగ్దాన పుత్రుడే మరియు అతడు అబ్రామాముకు మనుమడు. దేవుడు యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు. అతని శరీరం నుండి వచ్చిన జనాంగమే ఇశ్రాయేలుగా తెలియబడ్డారు. (ఆది. 32:28; నిర్గమ. 4:22, 23). అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానాలు నేటి మానవాళికందరికీ వర్తిస్తాయి. (ఆది. 12:1-3). వాగ్దానం అనేది యేసుక్రీస్తునందలి విశ్వాసాన్ని గట్టిగా కోరుతుంది. యేసు, అబ్రాహాము యొకక భౌతిక రక్త సంబంధంలో వాగ్దానాలు యేసు ద్వారా ప్రతి ఒక్కరికీ అనుగ్రహించబడుతున్నాయి. బాప్తిస్మం పొందిన విశ్వాసులందరూ వాగ్దానం ప్రకారం అబ్రాహాము సంతానము మరియు వారసులైయున్నారు (గలతీ. 3:27-29).

కాబట్టి, సంఘము అనగా దేవుని ఇశ్రాయేలైయున్నది. ఇప్పుడు క్రీస్తు దేవుని ఇశ్రాయేలు మీద రాజైయున్నాడు. క్రీస్తు శరీరాన్ని రూపొందించేది క్రీస్తునందున్న సమస్త జనుల నుండి వచ్చిన విశ్వాసులే. ఈ విధంగా ఆత్మీయ భావంలో అబ్రాహాము అనేక జనాంగములకు తండ్రియైయున్నాడు. ఇశ్రాయలు పిల్లలందరూ దేవుని చేత యూదులుగా అంగీకరించబడలేదు (రోమా 2:28, 29). కొంతమంది విశ్వాసమూలమున నడవలేదు; ప్రతిఫలంగా, వారు దేవుని పిల్లలు కారు. దయచేసి ఈ క్రింది లేఖనాలను గూర్చి ఒక్కసారి ఆలోచించండి.

*ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీయులు కారు.*

*అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు. రోమా 9:6, 8.*

*అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవ కొమ్మవైయున్న నీవు వాటి మధ్యన అంటు కట్టబడి, ఒలీవ చెట్టు యొక్క సారవంతమైన వేరులో వాటితో కలిసి పాలు పొందినయెడల, ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము. రోమా 11:17.*

*అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది మనకు తల్లి (శారా).*

*కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి (శారా) కుమారులమే గాని దాసి (హాగరు) కుమారులము కాము. గలతీ. 4:26,28,31.*

క్రీస్తులోనికి తిరిగి జన్మించిన వారు దేవుని నిజమైన ఇశ్రాయేలైయున్నారు. వారు శరీరంలో యూదులుగా జన్మించారా లేదా అన్యులుగా జన్మించారా అనేది విషయం కాదు. వారెప్పుడైతే క్రీస్తుతో తమ్మును తాము ధరింపచేసుకున్నారో అప్పుడు అబ్రాహాము వారికి తండ్రిగా మారెను గనుక వారు ఇశ్రాయేలీయులైయున్నారు. క్రీస్తును విశ్వసించని యూదులు ఇంకా బానిసత్వంలోనే ఉన్నారు. పౌలు చెప్పిన అలంకారాన్ని బట్టి, హాగరు వారికి తల్లి. వారు కలిగిన దంతయు ఏమిటంటే ప్రస్తుత భౌతిక యెరూషలేము మరియు వారు సీనాయి పర్వతం దగ్గర పొందుకున్న ధర్మశాస్త్రమైయున్నది (గలతీ. 4:21-25). అయినా సరే, వారు పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది క్రీస్తులో విశ్వాసులుగా మారినవారై బాప్తిస్మమందు క్రీస్తుతో కూడా మరణించగలగాలి. అప్పుడు వారు దేవుని ఇశ్రాయేలై ఉంటారు. ఇది మాత్రమే వారి నిరీక్షణ.

*వారు (యూదులు) తమ అవిశ్వాసములో నిలువక పోయిన యెడల (క్రీస్తులో) అంటుకట్టబడుదురు; దేవుడు వారిని మరల అంటు కట్టుటకు శక్తిగలవాడు. రోమా 11:23.*

దేవుడు ప్రారంభించే సమస్తాన్నీ ఆయన పూర్తి చేస్తాడు. ఆయన అబ్రాహాముతోను మరియు అతని సంతానంతోను వాగ్దానాలు చేసాడు (రోమా 4:13). మనం గనుక అబ్రాహాము యొక్క నిజమై సంతతిని గుర్తించగలిగితే ఈ వాగ్దానాలు ఎలా నెరవేరుతూ వున్నాయో మనం చూడగలం. క్రీస్తు సంఘ సభ్యులే ఈ సంతతియైయున్నారు. వారే దేవుని ఇశ్రాయేలు. ఈ సంగతులను మనమెప్పుడైతే అర్థం చేసుకొనగలవామవుతామో అప్పుడు నేటి భౌతిక ఇశ్రాయేలును దాని తగిన కోణంలో దృష్టించగలం. ఏ ఇతర జనాంగము కంటే ఎక్కువ ప్రాముఖ్యత వారిపట్ల దేవునికి లేదు.

*నా ప్రజలు కాని వారికి నా ప్రజలనియు, ప్రియురాలు కాని దానికి ప్రియురాలనియు, పేరు పెట్టుదును. మరియు జరుగునదేమనగా, మీరు నా ప్రజలు కారని యే చోటను వారితో చెప్పబడెనో, ఆ చోటనే జీవము గల దేవుని కుమారులని వారికి పేరు పెట్టబడును అని హోషేయలో ఆయన చెప్పుచున్నాడు. రోమా 9:25, 26.*

### దేవుని యింటివారు

అలాగే దేవుని ప్రజల్ని ఆయన యింటివారిని కూడా బైబిలు గుర్తిస్తుంది. "కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు." ఎఫెసీ. 2:19. దేవుని ప్రజలు ఆయన యింటి వారిని ఏ భావంలో తలంచబడ్డారు? దీనికి జవాబు చెప్పే నిమిత్తం, మనం మరొక ప్రశ్నకు తప్పక జవాబు చెప్పాలి. దేవుడు మానవాళిని ఎందుకు సృష్టించాడు? బైబిలు చెప్పే జవాబు ఏంటంటే - దేవుడు మనల్ని తన కుమారులుగా ఉండటం కోసం సృష్టించాడు. యేసు మరలా తిరిగి వచ్చినప్పుడు, ఆయన అనేక మంది కుమారులను మహిమలోకి తీసుకువస్తాడు (హెబ్రీ. 2:10). జగత్తు పునాది వేయబడక ముందే దేవుడు "క్రీస్తు నందు" నమ్మకస్తులైన వారి కోసం కలిగియున్న ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ఇదే (రోమా 8:28-30; ఎఫెసీ. 1:3-6). ఎవ్వరూ నశించటం ఆయనకు ఇష్టం లేదు

(1 తిమోతి 2:4; 2 పేతురు 3:9). అయినా సరే, ఆయన కార్యక్రమం కేవలం ఆయన్ని ప్రేమించే వారి కోసం మరియు విధేయతా విశ్వాసం గలవారి కోసం మాత్రమే పని చేస్తుంది (2 థెస్స. 1:5-2).

అనేక మంది కుమారులను కలిగియుండాలనే త్వరితమైన ఉద్దేశంతో దేవుడు ఈ లోకాన్ని మరియు మానవులను సృష్టించినట్లు కన్పిస్తుంది. నమ్మకస్థులైన కుమారులున్న యింటివారిని దేవుడు ఆశిస్తున్నాడు (రోమా 8:14; గలతీ. 6:10). కుమారుడు (son) అనే పదాన్ని బైబిలు వాడటంలో స్త్రీ వ్యక్తిత్వానికి మినహాయింపు లేదు, ఎందుకంటే దేవుని పిల్లలు మహిమ శరీరంతో పునరుత్థానం చెందుతారు (గలతీ. 3:28; మత్తయి 22:30; 1 యోహాను 3:2). ప్రజలందరూ యేసు పోలికను సంతరించుకోవాలని మరియు మహిమలో ఆయనతో పాటు వారసులుగా మారాలని దేవుడు కోరుతున్నాడు (రోమా 8:16-18). సృష్టి అంతయు దీని కోసమే తప్ప ఇంక దేని కోసం కాదు. ఒక వ్యక్తి గనుక దేవుని ఉద్దేశాన్ని చేరుకోకపోతే ఆ వ్యక్తి తాత్కాలిక లక్ష్యాలకు పరిమితమవుతాడు.

సాతాను ఈ సందర్భంలో ప్రవేశించి భౌతిక రాజ్యాన్ని దేవుని యింటి వారికి అంగీకార యోగ్యం కానిదిగా చేసాడు. దేవుడు తాను ముందుగా నిర్ణయించిన ప్రణాళికను వదిలివేయలేదు. ఆయన కాలములో (intime) ఆత్మీయ ఆశీర్వాదాలన్నిటితో మానవుల కోసం "క్రీస్తునందు" అనే రాజ్యాన్ని స్థాపించాడు. మనం ఆయన చేసిన పనియైనవారమై ఆ ఆశీర్వాదాలను పొందుకునేలా ఈ "క్రీస్తునందు" రాజ్యం స్థాపించబడింది (ఎఫెసీ. 2:10). ఆయన లోక రాజ్యాన్ని సువార్తతో పిలుస్తున్నాడు (2 థెస్స. 2:14). విశ్వసించి విధేయత చూపినవారు సంఘంగా మారతారు. మనం క్రీస్తును మన ప్రభువుగా కలిగియుండి క్రీస్తు శరీరంగా పని చేస్తాము. మనం ఇతరుల్ని ప్రేమించడం నేర్చుకుని మన శిరస్సైన యేసుక్రీస్తు వలె పరిపక్వతలోనికి అభివృద్ధి చెందుతాం (కొలస్స. 3:10-15).

దేవుడు తాను సృష్టించిన మానవుడ్ని తప్పక పరిపాలించాలి, ఎందుకంటే మానవుడు తనను తాను దేవుని కుమారునిగా అభివృద్ధి పరచుకునే రీతిలో ఏ విధంగా తనను తాను నడిపించుకోవాలో తెలియని వాడైయున్నాడు (యిర్మీయా 10:23). ఇది సమాప్తి, కాలం పరిపూర్ణం మరియు అంత్య దినాలుగా వుంది (ఎఫెసీ. 1:10; అపొ. కార్య. 2:17). యేసు గనుక రాజైతే దేవుని రాజ్యం అనేది తప్పకుండా "క్రీస్తునందు" ఉండాలి. దేవుడు లోకరాజ్యాన్ని నాశనం చేసి తన యింటి వారిని నీతి నివసించే అక్రమం లేని చోటుకు తీసుకుని వెళ్లాలని ప్రణాళిక కలిగియున్నాడు (2 పేతురు 3:11-13; రోమా 8:21).

మత ప్రపంచం "సంఘం" అని వాడే తమ వాడుకలో అనేకమైన పలు దృక్పథాలను తెలియజేస్తుంది. బైబిలు కేవలం ఒకటి మాత్రమే తెలియజేస్తుంది. భూమి మీద ఉన్న దేవుని ప్రజల మధ్య ఐక్యతను పరిశుద్ధాత్మ గట్టిగా కోరుతున్నాడు (ఎఫెసీ. 4:3). మత ప్రపంచంలో ఐక్యత అనేది సరిపడదని ఇప్పటికే ప్రదర్శించబడింది. ఐక్యత అనేది దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడాన్ని బట్టి మరియు దేవుని వాక్యానికి విధేయతను చూపడాన్ని బట్టి వస్తుంది (2 తిమోతి 3:16; 17).

"సంఘం" అనే బైబిలు పదాన్ని అర్థం చేసుకోవడం అనేది రెండు రాజ్యాల దృక్పథం చేత గొప్పగా హెచ్చించబడింది (అపొ. కార్య. 26:18; రోమా 5:21). 3వ భాగం, ఐదు, ఆరు పాఠాల్లో ఉన్న చార్టులను దయచేసి చూడండి. "సంఘం" అనేది ఇటుకలతో కట్టబడి పవిత్ర పరచబడిన భవనాన్నో లేదా క్షయమయ్యే భవనాన్నో సూచించటం లేది మనం స్పష్టంగా చూడగలం. అయినా సరే, బైబిలులో వాడబడిన వాడకం మరియు మానవ జ్ఞానం ప్రకారం ఇవ్వబడిన నిర్వచనాల మధ్య ఉన్న తేడాను మనం పూర్తిగా అభినందించక ముందు వేరొక దృక్పథం తప్పక గ్రహించబడాలి.

"క్రీస్తునందు" వలె "అందు" (in) అనే పదం దగ్గర ఒక ప్రధానమైన ప్రశ్న ప్రాముఖ్యంగా దృష్టిలోకి వస్తుంది. "అందు" అనేది దేనిని సూచిస్తుంది? ప్రభువు సంఘం పట్ల మనం కలిగిన అవగాహనకు సంపూర్ణ దృక్పథంలోనికి తీసుకుని వెళ్లే లోతైన దృష్టిని ఇవ్వడానికి క్రింది లేఖనం పనిచేస్తుంది. "క్రీస్తునందు" వలె "అందు" (in) అనే పదం యొక్క వాడుక అది తేట పరుస్తుంది.

> *మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది.* *ఎఫెసీ. 1:22,23.*

"క్రీస్తునందు" వలె "అందు" (in) అనే దానిలో ఏం బయలుపరచబడిందో దానికి మించి దేవుని ప్రజల్ని గూర్చి ఆయన మనం కలిగియుండాలని కోరుతున్న దృక్పథాన్ని ఖచ్చితంగా వివరించే ఏ ఇతర పదమూ లేదు. ఆ పదం క్రీస్తు ఏ "ప్రక్కన" అని గాని క్రీస్తు "క్రింద" అని గాని లేదు. బైబిల్లో పరిశుద్ధాత్మ మనకు ఇచ్చిన పదం "క్రీస్తునందు" "క్రీస్తునందు" ఉండలం అంటే ఏమిటి? దాని అర్థమేమిటంటే నమ్మకస్థులై ఆత్మీయంగా సజీవులైయున్న క్రైస్తవులు యేసుక్రీస్తు శరీరంలో ఒక సభ్యునివలె చురుకుగా పని చేస్తారు. దేవుని సంఘమే క్రీస్తు శరీరం (కొలొస్స. 1:17, 18). గమనించండి, సంఘము క్రీస్తు శరీరం వలె ఉంది అని లేఖనాలు చెప్పడం లేదు, సంఘము ఆయన శరీరమై వుంది. "ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములైయున్నను అనేకములైయున్నను ఒక్క శరీరమైయున్నవో, అలాగే క్రీస్తు ఉన్నాడు." 1 కొరింథీ. 12:12. ఒక వేళ మనం గనుక దేవుని సంఘాన్ని గూర్చి విచారిస్తున్నట్లయితే "ఇదేమిటి" అనే దానికి జవాబు ఇదే. ఇది ఇలాంటిది లేదా అలాంటిది లేదా కల్పించబడిన మనుష్యజ్ఞానం వంటిదేమీ కాదు. ఇది క్రీస్తు శరీరం.

మనం ఈ పాఠంలోని పై భాగమందున్న ఇతర వేదాంతాలను పరిశీలన చేసాం. క్రీస్తునందున్న దేవుని సంఘం అంటే ఏమిటో మనం పూర్తిగా అర్థం చేసుకోవడానికి అవి మనకు సహాయం చేస్తాయి (1 థెస్స. 2:14). అయినా సరే, గుర్తించే పద జాలాలైన వీటిలో ఏదీ మనల్ని దేవునితో గల సహవాసంలోకి అతి సన్నిహితంగా తీసుకుని వెళ్లవు. "మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది." కొలొస్స. 3:3.

క్రైస్తవులు క్రీస్తు శరీరంలో ఒక సభ్యునిగా ఎలా మారతారు? "ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి." 1 కొరింథీ. 12:13. ఈ బాప్తిస్మము క్రైస్తవుని క్రొత్త జన్మ ప్రక్రియ అంతటిని కలిగియుంటుంది -అంటే నీటిలో బాప్తిస్మం, కాని 1 కొరింథీ. 10:2 లో బహుశా పౌలు తన ప్రకటనను గురించి మరింత ఆలోచిస్తూ ఉండవచ్చు. ఇశ్రాయేలీయులు మోషేలోనికి బాప్తిస్మము పొందారు. దయచేసి రోమా 6:3లో ఉన్న బాప్తిస్మముల రెండు దృక్పథాలను గమనించండి.

పౌలు వ్రాసాడు, "**క్రీస్తుయేసు లోనికి బాప్తిస్మము** పొందిన మనమందరము ఆయన **మరణము లోనికి బాప్తిస్మము** పొందితిమని మీరెరుగరా?" క్రొత్త జన్మలోని చివరి స్తానమే పౌలు వెళ్లినదైయ్యుది. అతుడు ఈ అనుభవంలోనే వ్యక్తిగతంగా పయనించి రోమా 6:5-10లో వివరించింది ఇదే. పౌలు తన పాపాల క్షమాపణ నిమిత్తం క్రీస్తుతో కూడా నీటియందు బాప్తిస్మము పొందాడు (అపొ. కార్య. 22:16). క్రొత్త జన్మ యొక్క ప్రక్రియ అంతయు "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము" పొందటంలో సంక్షిప్తపరచబడినట్లు కనబడుతుంది. రోమా 6:3. బహుశా 1 కొరింథీ. 12:13లో పౌలు తన మనస్సులో కలిగియుంది ఇదే కావచ్చు. క్రైస్తవులు క్రీసుత శరీరమైయున్న సంఘంలోకి ముంచబడ్డారు. ఒక్క ఆత్మచేత బాప్తిస్మం పొంది, రక్షింపబడిన వారికి కలుపబడి, రాజ్యంలోకి బదిలీ చెంది క్రీస్తును ధరించుకున్నవారు 13వ వచనంలో శక్తిమంతులైయున్నారు. అపొ. కార్య. 2:47; కొలొస్స. 1:3; 1 పేతురు 1:23; గలతీ. 3:27 చూడండి.

మన వాక్య భాగంలో ఈ సంగతి నొద్దే పౌలు మన స్వంత శరీరాలకు మరియు సంఘం పని చేసే విధానానికి మధ్య పోలికను తయారు చేస్తున్నాడు (12:14-20). క్రైస్తవులకు ఒక అవకాశం ఇవ్వబడింది. దేవుడు ఎల్లప్పుడూ మానవాళికి అవకాశాన్ని అనుమతించాడు; లేదంటే, దేవునితో గల క్రైస్తవుల సంబంధం కుటుంబంగా -తండ్రి/కుమారులు మరియు కుమార్తెలుగా ఉండేది కాదు (2 కొరింథీ. 6:18). క్రైస్తవులందరూ ఆత్మీయంగా సజీవులైయుండానికి క్రీస్తు శరీరమందు తప్పక పని చేయాలి. "ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమానము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది." ఎఫెసీ. 4:16. క్రిందివి అవకాశాలు:

> *ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనినొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. మన కనుగ్రహింబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమైయున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచి పెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.*
>
> *రోమా 12:4-8.*

గనుక ఇప్పుడు మనం ప్రతి ఒక్కొక్క క్రైస్తవునికి చాలా ప్రాముఖ్యమైన వ్యక్తిగత ప్రశ్నకు జవాబు చెప్పటానికి సిద్ధంగా ఉన్నాం. ఇది రెండో ప్రశ్న; "ఇదేమిటో నా కెలా తెలుస్తుంది?" సంఘమనగా ఏంటో నేనెలా తెలుసుకుంటాను? మొదటి ప్రశ్న; "ఇదేమిటి అనేది జవాబు చెప్పడానికి తేలికైనదేనా?" దేవుని సంఘం అనగా ఏమిటి? జవాబు ఏమిటంటే, "అది క్రీస్తు శరీరం." ఇది దేవుని జ్ఞానమైయున్నది. ఇది క్రీస్తులో దేవుని సంఘమై వుంది. కాని ఒక్కడే ప్రతి క్రైస్తవునికి ఎదురయ్యే చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న వుంది; నేను దానిలో ఉన్నానని నాకెలా తెలుస్తుంది? తెలుసుకోవడమంటే, శరీరంలో మనం పని చేసే విధానంలో ఉన్న మన అవకాశంతో గుర్తించుకోవడమైయున్నది. దేవునితో నిత్యత్వమూ జీవించడానికి ప్రణాళిక వేసే క్రైస్తవులు క్రీస్తు శరీరంలో పని చేస్తారు. ఒక వేళ క్రైస్తవునిగా నేనే గనుక కాలముండగానే క్రీస్తుశరీరంలో పని చేయడానికి నా అవకాశం ఏమిటో సృష్టంగా చేప్ప లేక పోతే, నేను బహుశా దానిలో లేను. ఈ విధంగా మనం దేవుని ప్రజలం అని క్రైస్తవులు తెలుసుకుంటారు. మనం క్రీస్తు శరీరమందలి ఒక సభ్యునిగా పని చేయడానికి మన అవకాశాన్ని తయారు చేసుకోవాలి. ఇది మన క్రైస్తవ పిలుపుగా మారుతుంది.

> *కాబట్టి, మీరు సమాధానమును బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని ...... మిమ్మును బతిమాలుకొనుచున్నాను.* *ఎఫెసీ. 4:1*

క్రైస్తవులు యేసుతో పాటు ఆయన మరణంలోని బాప్తిస్మం (ముంచబడ్డారు) పొందారు. మన పాపం యొక్క ప్రాచీన పురుషుడు క్రీస్తుతో కూడ సిలువ వేయ బడ్డాడు. క్రొత్త జన్మ యొక్క ప్రక్రియలన్నిటిలో (విశ్వాసం, మారుమనస్సు మరియు బాప్తిస్మం) మనం ఒకే సమయంలో

క్రీస్తు శరీరంలోనికి ముంచబడ్డాం ( బాప్తిస్మం పొందాం) రోమా 6:3 ; 1 కొరింథీ. 11:13. శరీరంలో మనం పని చేసే తగిన విధానాన్ని బట్టి మన ఆత్మీయ ఎదుగుదల జరుగుతుంది. ఈ విధంగా క్రైస్తవులు ప్రేమను అభివృద్ధి పరుచుకుంటారు. ఇది మన పాఠ్యభాగంలో తర్వాత ఆలోచన. దయచేసి 12:21-26 చదవండి.

"అయితే శరీరములో వివాదము లేక" అనే మాటతో 21-25 వచనాలు ఎలా ముగించబడ్డాయో గమనించండి. యేసు తన శిరస్సు కాకుండా ఇతర శిరస్సుల చుట్టూ తన శరీరం విభజింపబడటాన్ని గూర్చి మాత్రమే ఆలోచించటం లేదు; ఈ వాక్య భాగంలో ఆయన కుల కట్టు బాట్ల గురించి, లౌకిక ప్రజల మరియు మత పెద్దల విభజనల గురించి, ఉపదేశకుని కల్పిత కథ గురించి, కలిగియున్న వారిని గురించి మరియు లేమిగా ఉన్న వారిని గురించి, బలహీనులను గురించి మరియు బలవంతులను గురించి ఆయన ఆలోచిస్తున్నాడు. కాని శరీర భాగాలు ఒక దాని పట్ల ఒకటి ఒకే విధమైన ఆసక్తిని కలిగియుండాలి. క్రీస్తు శరీరంలోని సభ్యులు శ్రమలను మరియు సంతోషాన్ని రెండింటిని పంచుకుంటారు. నిజంగా దేవుని సంఘానికి సరిపోలకగా ఉండేది ఏదీ లేదు. మన వ్యక్తిత్వంలో ప్రేమను ఉత్పత్తి చేసే క్రైస్తవుల సాధకాలే పైన చెప్పబడ్డాయి. సాధకం (exercise) లేక పోతే బలమైన కండలు ఉండవు, ప్రేమించే సాధకాలు లేకపోతే, ప్రేమ ఉండదు.

"దేవుడు ప్రేమా స్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వాని యందు నిలిచియున్నాడు." 1 యోహాను 4:16.

ఇదే తర్వాత పాఠాలకు అంశమైవుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. కొరింథులోని సంఘ సభ్యుల కోసం తొమ్మిది వరాలు ఒకే ఆత్మ నుండి వచ్చాయనే సంగతిని పౌలు ఎందుకు చెప్పాడు?
2. సంఘం అభివృద్ధియైన తర్వాత వివిధ సమాజాలను చూడటానికి పెద్దలు నియమించటం అనేది ఎందుకని సాధ్యం అయ్యింది?
3. కొంతమంది సభుల్ని బలపరచటానికి పరిశుద్ధాత్మ వరం అనేది ఒక కారణం కోసం అని పౌలు చాలా స్పష్టంగా చెప్పాడు. ఆ కారణం ఏమైయుండెను?
4. కొరింథీ సంఘంలో విభజనకు ముఖ్య కారణం ఏమైయుండవచ్చు?
5. క్రీస్తు శరీరం వలె పని చేసే దృక్పథాన్ని మనం అభినందించేలా సహాయపడునట్లు ఈ పాఠానికి చేర్చబడిన దేవుని ప్రజల్ని గుర్తించడానికి ఉన్న ఇతర పదజాలాలను పేర్కొనండి.
6. క్రింది వాటిలో ఏ ప్రశ్న ముందు వస్తుంది :

ఎ. ఇదేమిటి? బి. ఇదేమిటో ఒక వ్యక్తి ఎలా తెలుసుకోగలడు? ఈ రెండు ప్రశ్నలు పిల్లలు స్తబ్దతగా నేర్చుకునే దానితో పాటు ఎలా పని చేస్తాయి?

7. "క్రీస్తునందున్న ఒక శిశువు" కోసం పై నున్న ప్రశ్నలు ఎలా పని చేస్తాయి?
8. క్రైస్తవ్యానికి సంబంధించి "అందు" (ఇఅ) అనే పదం యొక్క అవశ్యకత ఏమిటి?
9. "మనమందరం ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మ యందే బాప్తిస్మము పొందితిమి" అనే మాటలో ఉన్న నీటియందలి బాప్తిస్మం కాకుండా వేరే ఇతర సాధ్యమగు అర్థాలను వివరించండి?
10. "నేను క్రీస్తు శరీరంలో ఉన్నానని నాకు తెలుసు" అని ఒక క్రైస్తవుడు నిశ్చయతతో ఎప్పుడు చెప్పగలడు?
11. పైన ఉన్న ప్రశ్నకు మీరిచ్చిన జవాబుకు సంబంధించి, ఒక క్రైస్తవుడు తయారు చేసుకోవాల్సిన అవకాశం ఏమిటి?
12. 10 మరియు 11 ప్రశ్నలకు మీరిచ్చిన జవాబులకు సంబంధించి ఎఫెసీ. 4:1 వివరించండి.
13. యేసు తన సంఘాన్ని భూమి మీద దేవుని ఆలయంగా ఉండేలా కట్టాడు; కాబట్టి, అది మానవుని చేత విభజింపబడజాలదు. దేవుని సంఘంలో యేసు కోరని మరికొన్ని విభజన విధానాలను పేర్కొనండి? 12:21-25 చూడండి.
14. క్రీస్తు శరీరమందలి సభ్యుల్ని పై నున్న వాక్య భాగం కోరేది ఏమిటి?